


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ప్రత్తిపాటి శరత్ అరెస్ట్ ముమ్మాటికి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యే. ఎన్నికల వేళ జగన్ కక్ష సాధింపు రాజకీయాలు తీవ్రమయ్యాయి. ప్రభుత్వ ప్రేరేపిత ఉగ్రవాదంతో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని టీడీపీ నేతలను వేధిస్తున్నారు. ఏపీఎస్‌డీఆర్ఐ ద్వారా అక్రమ కేసులతో టీడీపీ నేతలను వేధిస్తున్నారు. ఏపీఎస్‌డీఆర్ఐ ఎందుకు ఏర్పడింది? అసలు లక్ష్యాలేమిటి? మూడేళ్లుగా వాళ్లు పెట్టిన కేసులెన్ని? 40 రోజుల్లో ఇంటికిపోయే వైసీపీకి అనుబంధ విభాగ సభ్యులుగా పనిచేస్తే.. అధికారులు మూల్యం చెల్లించక తప్పదు. - నారా చంద్రబాబునాయుడు

జెండా సభతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు
- నాగుల్‌మీరా
9

జగన్ చెంచాల చిల్లర మాటలు: పిల్లి మాణిక్యరావు
8

వైసీపీ నేతలకు మతి భ్రమించింది
- నాదెండ్ల బ్రహ్మం
7

## చంద్రబాబు వినూత్న
# ప్రజాగళం యాత్ర

### బాధిత ప్రజల సమస్యల పరిష్కారానికి భరోసా

- ఈనెల 6 నుండి ప్రారంభం
- తొలి విడతలో 10 అసెంబ్లీ నియోజకవర్గాల్లో పర్యటన
- లిఖిత పూర్వకంగా సమస్యా పత్రాల స్వీకరణ
- అధికారంలోకి వచ్చాక వంద రోజుల్లో పరిష్కారానికి భరోసా

2





### ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు
# అక్రమ అరెస్ట్

- వివరాలు 3 పేజీలో..

ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని చంద్రబాబు, అచ్చెన్నాయుడు, లోకేష్ ఆగ్రహం

47 కౌంట్‌డౌన్ కామెంట్రీ



మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు శరత్‌ను పీఎస్‌డీఆర్ఐ అరెస్ట్ చేసి 16గంటలు అజ్ఞాతంలో ఉంచింది. దీనిపై తెదేపా భగ్గుమంది. ఓటమి భయంతో జగన్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని, అది పిరికిపంద చర్యగా తెదేపా అధినేత చంద్రబాబు అభివర్ణించారు.

సైకోలకు, నియంతలకు
'తెలుగు జన'ం బెదురునా?
అడ్డగోలు ఎత్తులేస్తె
గద్దె నీకు దక్కునా..!?

ప్రత్తిపాటి శరత్తుపై
పన్నాగపు కేసులేంది!
ఎదురొడ్డే దమ్ములేక
పిరికిపంద చర్య నీది!!

ఇజ్జత్తును వదిలేసి
కాని పనికి దిగినావ్వు!
దిగజారుడు పనులతో
జనం మనసు గెలవలేవు!!

నిఖార్సైన నేతవైతె
నిటారుగా నిలబడు
పవను బాబునెదురొడ్డి
నేరుగానె తలపడు!!

-మహాదేవ

### సైకిల్‌కి అడ్డొస్తే
# తొక్కుకుంటూ వెళ్లండి

- కసాయి ప్రభుత్వాన్ని కసిగా ఎదుర్కోవాలి
- ప్రజల హక్కులు కాలరాస్తున్నారు
- రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు
- మహిళలపైనా వైసీపీ రాక్షసుల కర్కశత్వం
- వైసీపీ చెరనుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం
- కార్యకర్తలకు భువనమ్మ పిలుపు

4



రేపు నెల్లూరు, గురజాలలో
# రా..కదలిరా సభలు

- బాబు సమక్షంలో టీడీపీలో చేరనున్న వేమిరెడ్డి, లావు
- 4న రాప్తాడులో సభ

- వివరాలు 2 పేజీలో..

## అన్నివేళలా తోడుంటాం

- కష్టాల్లో ఆదుకోవటం మా బాధ్యత
- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ

5

పేదల్ని అప్పులపాలు చేసి,
### రోడ్డున పడేశారు
- జవహర్

- వివరాలు 9 పేజీలో..

ఇసుక టెండర్లలోనే
## గూడుపుఠాణీ

జేపీ వెంచర్స్‌కు అప్పనంగా రూ.1250 కోట్లు దోచిపెట్టారు: పట్టాభి

- వివరాలు 10 పేజీలో..

# అవినీతి భూ కామందు!!

- వైసీపీ ఎమ్మెల్యే పడగనీడలో ఆదోని
- ఐదేళ్లలో రూ.1640 కోట్ల అక్రమ దందాలు
- కథలుకథలుగా సాయిప్రసాద్‌రెడ్డి బాగోతాలు
- ఇదొక సకుటుంబ సపరివార సమేత దోపిడీ

ఒకప్పుడు - విజయనగర పాలకులకు బలమైన కోట ఆదోని. టెంపుల్ సిటీగా అంతర్జాతీయ ప్రఖ్యాతి పొందిన నగరం. ఇప్పుడు ఆ ప్రతిష్ఠ మసకబారింది. అవినీతి పంకిలమైంది. కబ్జాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఎవరెస్ట్‌లాంటి ఆదోని ఎర్రదిబ్బగా మారడానికి ఒకే ఒక్క కారణం -ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి. ఒకవైపు కబ్జాకోరలు, మరోవైపు లిక్కర్ మాఫియా.. ఇదీ ఆదోని నియోజకవర్గ పరిస్థితి.

- వివరాలు 6 పేజీలో..



## రేపు నెల్లూరు, గురజాలలో

# రా..కదలిరా సభలు



- బాబు సమక్షంలో టీడీపీలో చేరనున్న వేమిరెడ్డి, లావు
- 4న రాప్తాడులో సభ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా రా.. కదలిరా సభలతో అధికార వైసీపీకి వణుకు పుట్టిస్తున్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మార్చి 2న నెల్లూరు, పల్నాడు జిల్లా గురజాలలో.. 4న అనంత పురం జిల్లా రాప్తాడు సభల్లో పాల్గొంటున్నారు. 'రా.. కదలి రా' సభల ద్వారా జగన్‌రెడ్డి అరాచక, అసమర్థ పాలనను ఎండగట్టడమే కాకుండా, టీడీపీ ఇప్పటికే ప్రకటించిన సూపర్ 6 పథకాల్లోని అంశాలను చంద్ర బాబు మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళుతున్నా రు. ప్రతిపార్లమెంట్ నియోజకవర్గంలో ఒక రా.. కదలి రా సభను నిర్వహిస్తున్న టీడీపీ అధినేత ఇప్పటికి 22 సభల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే మార్చి 2వ తేదీ ఉదయం నెల్లూరులోనూ, అదేరోజు సాయంత్రం నర్స రావుపేట పార్లమెంటు పరిధిలోని గురజాల అసెంబ్లీ నియోజకవర్గంలో, 4వ తేదీన అనంతపురం పార్ల మెంటు పరిధిలోని రాప్తాడు అసెంబ్లీ నియోజకవర్గంలో జరిగే రా.. కదలిరా సభల్లో పాల్గొంటారు. దీంతో రా.. కదలిరా సభలు ముగుస్తాయి.

### నెల్లూరు సభలో టీడీపీలోకి వేమిరెడ్డి

2వ తేదీ ఉదయం నెల్లూరులో జరిగే సభలో చంద్ర బాబు సమక్షంలో వైసీపీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టీడీపీలో చేరనున్నారు. కాగా వైసీపీ రాజ్య సభ సభ్యుడిగా కొనసాగుతున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వారం రోజుల క్రితం వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్య క్షుడు సీఎం జగన్‌కు పంపించారు. నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్ష పదవికి, దాంతోపాటే, రాజ్యసభ సభ్యత్వా న్ని కూడా తాను వదులుకుంటున్నట్లు వేమిరెడ్డి ఆ లేఖ లో పేర్కొన్నారు. గత కొంతకాలంగా నెల్లూరు జిల్లా వైసీపీలో అసంతృప్తి జ్వాలలు భగ్గుమంటున్నాయి. ఇప్ప టికే ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్ర శేఖర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి వైసీపీని వదిలి, టీడీపీకి దగ్గరయ్యారు. ఆ ముగ్గురిపై స్పీకర్ తమ్మినేని సీతారామ్ ఇటీవలే అనర్హత వేటు వేసిన విషయం తెలి సిందే. ఇప్పుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కూడా పార్టీ నుంచి తప్పుకోవడం నెల్లూరు జిల్లాలో వైసీపీకి గట్టి ఎదురుదెబ్బగానే భావించాలి.

### వైసీపీలో కల్లోలం

ఎంపీల వరుస రాజీనామాలతో వైసీపీలో కల్లోలం రేగుతోంది. ఇప్పటికే ఆరుగురు ఎంపీలు ఆ పార్టీకి రాజీనామా చేశారు. కర్నూలు ఎంపీ సంజీవ్‌కుమార్, మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నర్సాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, రాజ్యసభ్యుడు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి వైసీపీకి గుడ్‌బై చెప్పారు. వీరిలో రఘురామకృష్ణరాజు టీడీపీ-జనసేన కూటమి తరుఫున తిరిగి పోటీ చేస్తానని చెబుతున్నారు. బాలశౌరి జనసేనలో చేరారు. వెమిరెడ్డి, శ్రీకృష్ణదేవరాయలు శనివారం టీడీపీలో చేరనున్నారు. తన కుమారుడు ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చేస్తాడని మాగుంట చెప్పినప్పటికీ ఏ పార్టీ నుంచి అనేది మాత్రం వెల్లడించలేదు.

### గురజాల సభలో టీడీపీలో చేరతా: లావు

ఇలాఉంటే ఇటీవలే వైసీపీకి గుడ్ బై చెప్పిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు గుర జాల నియోజకవర్గంలో జరిగే రా..కదలిరా సభలో చంద్రబాబు పమక్షంలో టీడీపీలో చేరనున్నారు. ఇప్ప టికే చంద్రబాబును కలిసిన లావు శ్రీకృష్ణదేవరాయలు టీడీపీలో చేరేందుకు నిర్ణయించుకున్నారు. తాను మార్చి 2న జరగబోయే 'రా కదలిరా' సభలో చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరుతున్నానని సోషల్ మీడియాలో లావు వెల్లడించారు. ప్రజా సంక్షేమం, పల్నాడు అభివృద్ధికి కట్టుబడి మరలా నరసరావుపేట ఎంపీగా పోటీ చేయబోతున్నానని తెలిపారు. తనను మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నానని శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. వైసీపీ అధినాయకత్వం రాష్ట్రవ్యాప్తంగా పలువురు సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలను బదిలీ చేస్తుండడం తెలిసిందే. నరసరావుపేట ఎంపీ స్థానం ఇన్చార్జిగా అనిల్ కుమార్ యాదవ్ పేరును వైసీపీ ప్రకటించింది. గతంలో మంత్రిగా పనిచేసిన అనిల్ కుమార్ నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉన్నారు.

## తిక్కలోడు తిరునాళ్లకు పోతే..

### వైసీపీ 8వ జాబితాపై లోకేష్ వ్యంగ్యం

వైసీపీ విడుదల చేసిన 8వ జాబితాపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వ్యంగ్యం ప్రదర్శించారు. ఐదుగురి పేర్లతో వైసీపీ తన 8వ జాబితా ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో రెండు ఎంపీ స్థానాలు, మూడు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. గుంటూరు ఎంపీ స్థానం సమన్వయకర్తగా కిలారు రోశయ్య, పొన్నూరు సమన్వయకర్తగా అంబటి మురళి, ఒంగోలు లోక్ సభ స్థానం సమన్వయకర్తగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా బుర్రా మధుసూదన్ యాదవ్, గంగాధరనెల్లూరు సమన్వయకర్తగా కళ్లత్తూర్ కృపాలక్ష్మి పేర్లను వైసీపీ అధినాయకత్వం ప్రకటించింది.




ఇందులో చెవిరెడ్డి చంద్రగిరి ఎమ్మెల్యే కాగా... ఆయనను ప్రకాశం జిల్లాకు పట్టుకొచ్చారు. బుర్రా మధుసూదన్ యాదవ్ కనిగిరి ఎమ్మెల్యే కాగా, ఆయనను కందుకూరుకు బదిలీ చేశారు. కొన్ని వారాల కిందటే వైసీపీలో చేరిన అరవింద యాదవ్‌ను కందుకూరుకు తొలుత సమన్వయకర్తగా ప్రకటించినప్పటికీ, ఆమె ఆసక్తి చూపకపోవడంతో బుర్రా మధుసూదన్ యాదవ్‌ను కందుకూరు బరిలో దింపుతున్నారు. దీనిపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎక్స్‌లో వ్యంగ్యంగా స్పందించారు. "తిక్కోడు తిరునాళ్లకు పోతే... ఎక్కడం దిగడంతోనే సరిపోయిందంట... అలా ఉన్నాయి వైసీపీ వరుస సమన్వయకర్తల జాబితాలు" అని ఎద్దేవా చేశారు.

## చంద్రబాబు వినూత్న 'ప్రజాగళం' యాత్ర

### బాధిత ప్రజల సమస్యల పరిష్కారానికి భరోసా

అమరావతి, చైతన్యరథం: గత పలు నెలలుగా రాష్ట్రమంతటా కలియ తిరుగుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విధ్వంసక పాలనతో ప్రజా జీవనం అధోగతి పాలైన వైనాన్ని వివరిస్తూ... త్వరలో జరగనున్న ఎన్నికల్లో ప్రజాక్షేమం కోసం, ప్రజల ఉన్నత భవిష్యత్ కోసం అధికార వైసీపీని ఓడించవలిసిన అవసరాన్ని వివరిస్తున్న ప్రతిపక్ష నేత నారా చంద్రబాబు నాయుడు ఒక వినూత్న ప్రజా సంపర్క యాత్రకు శ్రీకారం చుట్టనున్నారు.

ఈనెల 6 నుంచి 'ప్రజాగళం' పేరుతో తెదేపా జాతీయ అధ్యక్షులు ఈ యాత్రను చేపట్టనున్నారు. ఐదు రోజుల పాటు సాగే మొదటి విడత యాత్రలో చంద్రబాబు 10 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 10 అసెంబ్లీ స్థానాల్లో ప్రజలతో వినూత్న రీతిలో మమేకం కానున్నారు. యాత్ర వివరాలను ముందుగానే ప్రకటించి ఎంపిక చేసిన చోట్ల ఆయా ప్రాంతాల ప్రజల నుండి వారు ఎదుర్కొంటున్న సమస్యల వివరాలను ఆయన తెలుసుకుంటారు. ఈ 'ప్రజాగళం' సభలకు హాజరయ్యే వారికి పార్టీ తయారు చేసిన సమస్యల స్వీకరణ పత్రాలను అందజేస్తారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రజలు వాటిలో లిఖిత పూర్వకంగా వివరించి ఆ పత్రాలను చంద్రబాబుకు అందజేస్తారు.

ఈ విధంగా అందిన సమస్యల వివరాలను పార్టీ యంత్రాంగం క్షుణ్ణంగా మదింపు చేస్తుంది. త్వరలో జరగనున్న ఎన్నికల అనంతరం తెదేపా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లో ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కరిస్తామని చంద్రబాబు భరోసా ఇస్తారు. ఈ విధంగా... ప్రజాగళం యాత్ర ప్రజా సమస్యల పరిష్కార భరోసా యాత్రగా కొనసాగుతుంది.

ఇప్పటికే 'బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ' పథకాన్ని వివరిస్తూ తెదేపా నాయకులు, శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు కోటి కుటుంబాల వారిని కలిసి.. ఈ సూపర్ సిక్స్ పథకం కింద కుటుంబ సభ్యులందరికీ కలిపి తెదేపా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లభించే మొత్తం లబ్ధి వివరాలను లిఖిత పూర్వకంగా తెలియజేసి... వాటి అమలుకు చంద్రబాబు సంతకంతో కూడిన హామీ పత్రాన్ని అందజేయడం జరిగింది. ఇది సంక్షేమ పథకాల అమలుకు చంద్రబాబు ఇచ్చిన భరోసా కాగా తాజాగా చంద్రబాబు చేపట్టనున్న ప్రజాగళం యాత్ర ప్రజల ఇతర సమస్యల పరిష్కారానికి రెండోవ భరోసా కానుంది.

భద్రావతి సమేత శ్రీభావనాఋషిస్వామి ఆలయంలో

## లోకేష్ పూజలు









మంగళగిరి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం మంగళగిరి నియోజకర్గంలోని పలు ఆలయాలను దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మంగళగిరి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ భద్రావతి సమేత శ్రీభావనాఋషిస్వామి వార్ల విగ్రహప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు లోకేష్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ లోకేష్‌కు అర్చకులు తీర్థప్రసాదాలు అందించారు. అంతకముందు తాడేపల్లి పట్టణంలోని ఎర్ర అంజనేయస్వామిని దర్శించుకుని లోకేష్ పూజలు చేశారు.

# ప్రత్తిపాటి పుల్లారావు కుమారుడు అక్రమ అరెస్ట్

* ముందస్తు నోటీసులు ఇవ్వకుండా అదుపులోకి
* పుల్లారావును అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే కేసు నమోదు
* అలెక్సా కంపెనీతో సంబంధం లేకున్నా మొదటి ముద్దాయిగా పేరు
* రాజకీయ కక్షలో భాగంగానే అక్రమ అరెస్ట్ అన్న చంద్రబాబు
* శరత్‌కు ప్రాణహాని ఉందన్న లోకేష్
* కన్నీరు పెట్టుకున్న పుల్లారావు - కొడుకు భద్రతపై ఆందోళన
* విజయవాడ సీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత
* ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెదేపా శ్రేణుల ఆందోళన



[illegible]

**అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే కేసు నమోదు**

[illegible]

**నేతల ఖండన**


[illegible]

## హైదరాబాద్‌లోని అలెక్సా కంపెనీపై ఏపీడీఆర్‌ఐ కేసు పెట్టడం అధికార దుర్వినియోగం

[illegible]

## ముమ్మాటికి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యే

- చంద్రబాబు ఆగ్రహం



[illegible]

## జగన్‌రెడ్డిది పిరికిపంద చర్య

- ప్రత్తిపాటి శరత్ అరెస్ట్ అప్రజాస్వామికం
- మరో 45 రోజుల్లో నిన్ను తరిమి కొట్టడం ఖాయం
- మండిపడ్డ అచ్చెన్నాయుడు



[illegible]

## మూల్యం చెల్లిస్తారు: లోకేష్



[illegible]

## ప్రత్తిపాటి కుమారుడి అరెస్టుపై భగ్గుమన్న టీడీపీ శ్రేణులు

చిలకలూరిపేటలో సీఎం జగన్ దిష్టిబొమ్మ దహనం



[illegible]

# సైకిల్‌కి అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్లండి



- కసాయి ప్రభుత్వాన్ని కసిగా ఎదుర్కోవాలి
- ప్రజల హక్కులు కాలరాస్తున్నారు
- రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు
- వైసీపీ నాయకులు నరరూప రాక్షసులు
- ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు, చంపేస్తున్నారు
- మహిళలపైనా వైసీపీ రాక్షసుల కర్కశత్వం
- వైసీపీ చెరనుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం
- కార్యకర్తలకు భువనమ్మ పిలుపు

రోడవరం: ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగించాల్సిన పాలకులు రాష్ట్రంలో ప్రజల హక్కుల్ని కాలరాసేలా వ్యవహరిస్తున్నారని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ధ్వజమెత్తారు. కసాయి వైసీపీ ప్రభుత్వాన్ని తెలుగుదేశం కార్యకర్తలంతా కసిగా ఎదుర్కోవాలన్నారు. నిజం గెలవాలి పర్యటనలో భాగంగా గురువారం అనకాపల్లి జిల్లా రోడవరం నియోజకవర్గం రోలుగుంట, రావికమతం, బుచ్చయ్యపేట మండలాలకు వచ్చిన ఆమెకు భారీ సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, మహిళలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి భువనమ్మ మాట్లాడుతూ రానున్న 2 నెలలు పట్టుదలతో కృషి చేసి తెలుగుదేశం జెండాను ఎగరేయాలని పిలుపు ఇచ్చారు. వైసీపీ పాలనలో రాష్ట్ర ప్రజల హక్కుల్ని కాలరాస్తున్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలం పార్టీ మనం మన హక్కుల్ని సాధించడం కోసం సైకిల్‌ని గెలిపించుకోవాలి. తెలుగుదేశం జెండాను ఎగరేయాలి. ప్రజల కోసం చేసే పోరాటంలో సైకిల్ కి ఎవరైనా అడ్డొస్తే తొక్కుకుంటూ ముందుకెళ్లి పోవాలి. మనం సైకిల్‌ను ఎక్కడా వెనక్కి తిరిగి చూడకూడదని భువనమ్మ అన్నారు.

**మూడు రాజధానుల పేరుతో మోసం**

గత నాలుగున్నరేళ్లుగా వైసీపీ ప్రభుత్వం ఏపీకి రాజధాని లేకుండా చేసింది. చంద్రబాబు 2019లో ముఖ్యమంత్రి అయ్యుంటే అమరావతి పూర్తయ్యి ఉండేది. జగన్ 3 రాజధానులు అని హాస్యాస్పదమైన మాటలు చెబుతూ ఒక్క రాజధాని కూడా లేకుండా చేశారు. రాబోయే ఎన్నికల్లో గెలిచేది టీడీపీ నే... మన రాజధాని అమరావతే. వైసీపీ పాలనలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడినా, రాసినా దాడులు, హత్యలు చేస్తున్నారు. వాళ్లకు తెలిసింది హింసించడం మాత్రమే. ఈ రాష్ట్రాన్ని, రాష్ట్ర భవిష్యత్తును కసాయి మూకల చేతిలో నుండి రక్షించుకోవాలంటే ఓటే మన ఆయుధం. రానున్న ఎన్నికల్లో ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి. ఎన్నికలు పారదర్శకంగా జరిపించుకునేందుకు, అక్రమాలు, దౌర్జన్యాలు జరగకుండా చూసుకునేందుకు యువత ముందడుగు వేయాలి. వైసీపీ మూకల కుట్రలను తిప్పికొడుతూ ఎన్నికలు జరిగే వరకు కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండాలి. చంద్రబాబుపై మీరు చూపించే ప్రేమను మేము ఎప్పటికీ మరువలేము. ఆయన కుటుంబాన్ని వదిలి, మీకోసం ఎందుకు కష్టపడుతున్నారో మేము బయటకు వచ్చాక తెలిసింది. ఆయన మీ మనిషి...మీ నుండి ఆయన్ని ఏ శక్తీ దూరం చేయలేదు. ఓటు అనే ఆయుధంతో ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం... వైసీపీ చెరలో నుండి ఏపీని కాపాడుకుందామని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

**ప్రశ్నిస్తే పైశాచిక దాడులు**

వైసీపీ నాయకులు నరరూప రాక్షసుల్లా ప్రవర్తిస్తూ రాష్ట్ర ప్రజలపై దాడులు, హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్నారు. రాష్ట్ర ప్రజలు తమకు జరిగిన అన్యాయంపై నోరెత్తి మాట్లాడినా వైసీపీ నేతలు దాడులు చేస్తున్నారు. చిత్తూరుజిల్లా బంగారుపాళ్యం గ్రామంలో హంసవేణి అనే మహిళ దేశంపల్లో నీళ్లు రావడం లేదని, టీడీపీ నేతలకు ఫిర్యాదు చేసిందనే కోపంతో ఆమెపై వైసీపీ నాయకులు దాడి చేసి రెండు కళ్లు పీకేశారు. వైసీపీ నేతలకు మహిళలు, పురుషులు అనే తారతమ్యం తెలియదు..తమను ప్రశ్నిస్తే ఎవరినైనా చంపేస్తున్నారు, దాడులు చేస్తున్నారు. గతంలో జరిగిన అక్రమ దందాను అడ్డుకున్న టీడీపీ కార్యకర్తలను కొట్టి చంపేశారు. కల్తీ మద్యాన్ని ప్రశ్నించిన కార్యకర్తలను వైసీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారని భువనేశ్వరి మండిపడ్డారు.

**ప్రజల కోసం పనిచేసే నాయకుడు చంద్రబాబు**

వైసీపీ ప్రభుత్వ అక్రమాలు, అన్యాయాలు ప్రశ్నిస్తున్నారనే కోపంతో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53రోజులు జైల్లో నిర్బంధించారు. చంద్రబాబుపై చేసిన ఆరోపణలకు నేటికీ ఒక్క ఆధారాన్ని కూడా ప్రభుత్వం చూపించలేకపోయింది. చంద్రబాబు ఇంట్లో కూర్చుని ఆదేశాలిచ్చే నాయకుడు కాదు... ప్రజల వద్దకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకుని వారి కోసం కష్టపడి పనిచేసే నాయకుడు. చంద్రబాబు పదవులు, ప్రజల అధికారం అడిగే నాయకుడు కాదు.. మా కుటుంబం అంటూ ఆలోచనలు చూడలా ఉంటుంది. వైసీపీ పాలనలో ఏపీ పరువు ప్రతిష్టలు దిగజారాయి... రాష్ట్ర యువత నిరుద్యోగులుగా మారిపోయారు. జగన్ పాలనలో ఏపీని గంజాయి, కల్తీ మద్యం, ఇసుక మాఫియాలో నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తును జగన్ నాశనం చేశాడు. రానున్న ఎన్నికల్లో కుటుంబంలో మహిళలు ధైర్యంగా ముందుకొచ్చి ఓటు వేయాలి... పది మందిని ప్రోత్సహించి ఓటు వేయించాలి. చంద్రబాబు పాలనలో మహిళలకు మంచి మంచి పథకాలు రాబోతున్నాయి. మహిళలకు రక్షణ దొరుకుతుంది. రాష్ట్ర ప్రజలు ఓటు వేసే ముందు మీ పిల్లల భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాలని భువనేశ్వరి పిలుపు ఇచ్చారు.

## భువనమ్మకు బ్రహ్మరథం

రోడవరం: నిజం గెలవాలి పర్యటనకు వచ్చిన నారా భువనేశ్వరికి స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంఘీభావం తెలియజేశారు. అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని రోడవరం నియోజకవర్గం రోలుగుంట మండలం జే. అగ్రహారంలో పార్టీ కార్యకర్త దేవుడమ్మ కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన భువనమ్మకు గురువారం స్థానిక మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. భువనమ్మ దగ్గరకు వచ్చిన మహిళలు ఆప్యాయంగా పలకరించారు. తమకు మద్దతు తెలిపేందుకు వచ్చిన మహిళల అభిమానానికి భువనమ్మ కృతజ్ఞతలు తెలిపారు.









- కష్టాల్లో ఆదుకోవటం మా బాధ్యత
- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి పరామర్శ
- రూ. 3లక్షల చొప్పున ఆర్థిక సాయం అందజేత
- చోడవరం, యలమంచిలి నియోజకవర్గాల్లో 'నిజం గెలవాలి'

# అన్ని వేళలా తోడుంటాం





చోడవరం, యలమంచిలి(చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబుకు సొంత కుటుంబం కన్నా పార్టీ కార్యకర్తలంటేనే ఎక్కువ ప్రేమ అని ఆయన సతీమణి నారా భువనేశ్వరి చెప్పారు.తెలుగుదేశంపార్టీకి మొదటి నుంచీ కార్యకర్తలే కొండంత బలమన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా పార్టీని వదలకుండా, పార్టీ కోసం పోరాడుతున్న కార్యకర్తలకు, వారి కుటుంబాలకు కష్టం వస్తే ఆదుకోవటం తమ బాధ్యత అన్నారు. వారికి అన్ని వేళలా తాము తోడుంటామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక మనస్తాపానికి గురై మృతిచెందిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పేందుకు భువనేశ్వరి నిజం గెలవాలి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని చోడవరం, యలమంచిలి నియోజకవర్గాల్లో ఏడు మంది కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరి పరామర్శించారు. మృతి చెందిన కార్యకర్తల చిత్ర పటాలకు నివాళులర్పించి, కుటుంబసభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఆయా కుటుంబాలకు పరామర్శతో పాటు, ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించారు.

తొలుత చోడవరం నియోజకవర్గంలో రోలుగుంట మండలం, జేపీ అగ్రహారం గ్రామంలో పార్టీ కార్యకర్త గుల్ల దేవుడమ్మ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. దేవుడమ్మ గత ఏడాది సెప్టెంబర్ 11న గుండెపోటుతో మృతిచెందారు. తరువాత అదే మండలం, కొవ్వూరు గ్రామంలో యర్రంశెట్టి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. సత్యనారాయణ గత ఏడాది సెప్టెంబర్ 23న గుండెపోటుతో మృతిచెందారు. అనంతరం చోడవరం నియోజకవర్గంలోనే రావికమతం మండలం, గంపవానిపాలెం గ్రామంలో మాకిరెడ్డి పెద్దమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. పెద్దమ్మ గత ఏడాది అక్టోబర్ 1న తీవ్ర గుండెపోటుతో మృతిచెందారు. తరువాత అదే నియోజకవర్గంలో బుచ్చయ్యపేట మండలం, ఆర్.భీమవరం గ్రామంలో అప్పల అక్కుల అయ్యన్నదొర కుటుంబాన్ని పరామర్శించారు. అయ్యన్నదొర గత ఏడాది సెప్టెంబర్ 11న గుండెపోటుతో మృతిచెందారు. అక్కడ నుంచి యలమంచిలి నియోజకవర్గం పరిధిలోని మునగపాక మండలం, అరబుపాలెం గ్రామంలో బొద్దేడ నాయుడు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. నాయుడు గత ఏడాది అక్టోబర్ 20న గుండెపోటుతో మృతి చెందారు. తరువాత అదే మండలం, వడ్రపల్లి గ్రామంలో ఉల్లూరి అప్పలనరసమ్మ,ఉల్లూరి మంగాయమ్మ ల కుటుంబాలను పరామర్శించారు. అప్పల నరసమ్మ గత ఏడాది సెప్టెంబర్ 10న,మంగాయమ్మ గత ఏడాది సెప్టెంబర్ 11న గుండెపోటుతో మృతిచెందారు. చివర గా అదే మండలం గొల్లపాలెం గ్రామంలో మొల్లి అప్పలనరసమ్మ కుటుంబాన్ని భువనేశ్వరి పరామర్శించారు. అప్పలనరసమ్మ గత ఏడాది అక్టోబర్ 13న గుండెపోటుతో మృతిచెందారు.















## స్కూలు పిల్లలతో భువనమ్మ మాటామంతీ

యలమంచిలి: నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన భువనేశ్వరి స్థానిక విద్యార్థులతో సమావేశమయ్యారు. అనకాపల్లి పార్లమెంటు పరిధిలోని యలమంచిలి నియోజకవర్గం, మునగపాక మండలం, అరబుపాలెంలో కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు గురువారం వచ్చిన భువనమ్మ తిరుగు ప్రయాణంలో రోడ్డు పక్కన ఆగివున్న భాష్యం స్కూల్ బస్సును గమనించింది. వెంటనే కారు దిగి స్కూల్ బస్సు ఎక్కి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఓ విద్యార్థిని ఒళ్ళో కూర్చోబెట్టుకుని మాట్లాడారు. స్కూల్ పిల్లలందరినీ పలకరించి ఎలా చదువుతున్నారని అడిగారు. బాగా చదువుకుని దేశానికి సేవ చేయాలని సూచించారు. విద్యార్థులకు చాక్లెట్లు ఇచ్చారు. దీంతో భువనమ్మకు విద్యార్థులు థాంక్స్ చెప్పారు.







## జగన్ చెంచాల
# చిల్లర మాటలు

- [illegible]
- టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు ఆగ్రహం



[illegible]

# 8.40 శాతం నమోదైన ఆర్థిక ప్రగతి

[illegible]

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

నీలివార్త

# బాబు గ్రాఫిక్స్ పెట్టుబడులు... జగన్ రియల్ పెట్టుబడులు

- సాక్షి వార్త



## నిప్పులాంటి నిజం

[illegible]

## జగన్‌రెడ్డి ప్రభుత్వ ఫేక్ ఎంవోయూలు

| నెం. | కంపెనీ | ప్రస్తుత ఆర్థిక పరిస్థితి | MOUస్థితి |
|---|---|---|---|
| 1 | NTPC | రూ.20,000కోట్లు 16,000మంది ఉద్యోగాలు | రూ.2,35,000 కోట్లు 77 వేల ఉద్యోగాలు |
| 2 | ABC LTD | రూ.150 కోట్లు | రూ.1,20,000కోట్లు 7 వేల ఉద్యోగాలు |
| 3 | Renew power | రూ.14,000 కోట్లు -1,380 ఉద్యోగాలు | రూ.97,500 కోట్లు 16, 550 ఉద్యోగాలు |
| 4 | Indosol (పులివెందుల వాసి జగన్ బినామీ) | రూ.123 కోట్లు | రూ.76,033 కోట్లు 13, 200ఉద్యోగాలు |
| 5 | ACME | 1లక్ష | రూ.68,976 కోట్లు3 , 900 కోట్లు |
| 6 | TEPSAL | రూ.100 కోట్లు | రూ.65000కోట్లు 5, 500 ఉద్యోగాలు |
| 7 | JSW | రూ.63,500 కోట్లు 13, 000 ఉద్యోగాలు | రూ.50.632 కోట్లు 9, 500 ఉద్యోగాలు |
| 8 | Hunch ventures & investments | రూ.50 కోట్లు | రూ.50,000 కోట్లు 20, 000 ఉద్యోగాలు |
| 9 | AVADA Group | రూ.1,249 కోట్లు | రూ.50,000కోట్లు 7, 300 ఉద్యోగాలు |
| 10 | Green co. | రూ.1,731 కోట్లు 2,600ఉద్యోగాలు | రూ.47,000 కోట్లు 10, 000 ఉద్యోగాలు |
| 11 | షిర్డిసాయి విశ్వేశ్వరరెడ్డి /అవినాష్ రెడ్డి బినామీ | రూ.1340 కోట్లు 1,000మంది ఉద్యోగాలు | రూ.8,850 కోట్లు 5, 750 మంది ఉద్యోగాలు |
| 12 | సిరాంటికా | రూ.1,350 కోట్లు | రూ.8,000 కోట్లు |
| 13 | ఇన్ఫ్రా | రూ.1.10 కోట్లు | రూ.4,500 కోట్లు |
| 14 | S Developers | రూ.150 కోట్లు | రూ.15,000 కోట్లు |

# జెండా సభతో తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు

- అవినీతి సొమ్ముతో గెలుస్తామని జగన్ పగటి కలలు
- ఎన్నికల తర్వాత బెంగుళూరు ప్యాలెస్‌కు పారిపోవడం ఖాయం
- జనం గుండెల్లో టీడీపీ - జనసేన కూటమి
- సొంతపార్టీ నేతలే జగన్‌ను ఛీకొడుతున్నారు
- టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్‌మీరా విమర్శ

అమరావతి (చైతన్యరథం): [illegible]

## జగన్ ప్రభుత్వం కాలి బూడిదవడం ఖాయం

[illegible]

## టీడీపీ-జనసేన కూటమిని ప్రజలు నమ్ముతున్నారు

[illegible]



## బెంగుళూరు ప్యాలెస్‌కు మకాం మార్చడం ఖాయం

[illegible]

# పేదల్ని అప్పులపాలు చేసి, రోడ్డున పడేశారు

### ఇళ్ల నిర్మాణం పేరుతో జగన్‌రెడ్డి వంచనపై ధ్వజమెత్తిన జవహర్

- 5 ఏళ్లలో పేదలకు 25 లక్షల ఇళ్లు నిర్మిస్తానని ప్రగల్భాలు
- చివరకు 10 శాతం ఇళ్లు కూడా నిర్మించలేదు
- ఇల్లు కట్టుకున్న ఒక్కో కుటుంబంపై రూ.5 లక్షల అప్పు
- అప్పులు తీర్చలేక కట్టుకున్న ఇంటినే అమ్ముకునే దుస్థితిలో పేదలు
- 'జెండా' సభ సక్సెస్‌తో జగన్ సహ వైసీపీనేతలకు నిద్ర కరువు



అమరావతి (చైతన్యరథం): [illegible]

## ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు

[illegible]

## జగన్‌రెడ్డికి సంపాదనే ధ్యేయం

[illegible]

## 10శాతం ఇళ్లు కూడా నిర్మించలేదు

[illegible]

# వైసీపీ దొంగ ఓట్లనే నమ్ముకుంది

- పురందేశ్వరి

విజయవాడ: [illegible]

## టూకీగా..

### ఆ రోజు ఏం జరిగిందంటే

- హానుమ విహారి

[illegible]

### మహారాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం

[illegible]

### వైసీపీకి రాజీనామా చేసిన నెల్లూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి చేజర్ల సుబ్బారెడ్డి

[illegible]

## 'జెండా'తో పాలకుల గుండెల్లో రైళ్లు: లోకేష్



[illegible]

## నిజం గెలవాలి, యలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల షెడ్యూల్ (01-03-2024)



ఉదయం 10:00- [illegible]
10:45: [illegible]
11:20 - [illegible]
మధ్యాహ్నం: 12:25 - [illegible]
2:05 - [illegible]

# ఇసుక టెండర్లలోనే గూడుపుఠాణీ

## జేపీ వెంచర్స్‌కు అప్పనంగా రూ.1250 కోట్లు దోచిపెట్టారు: పట్టాభి

- జగన్ ఇసుక దోపిడీకి కొమ్ముకాస్తుందనే భారీ డిస్కౌంట్
- జీఎస్టీ అధికారులకు వెంకటరెడ్డి రాసిన లేఖతో బయటపడ్డ నిజం
- ఆ సంస్థ పెట్టిన బకాయిలు రూ. 500 కోట్లు
- రాష్ట్ర ఖజానాకు మొత్తం రూ. 1750 కోట్లు నష్టం
- ఈ మొత్తం ఎవరు చెల్లిస్తారు
- జగన్, పెద్దిరెడ్డి, ద్వివేది, వెంకటరెడ్డి నోరు విప్పాలి



అమరావతి(చైతన్యరథం): [illegible]

### వెంకటరెడ్డి లేఖతో..

[illegible]

### అడ్డగోలు దోపిడీకే..

[illegible]

### ఆ మొత్తం కూడా చెల్లించలేదు

[illegible]

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### పికిలిపండ చర్య

[illegible]

## మాటకు మాట

రుషికొండ భవనం అద్భుతం. సీఎం అక్కడే ఉంటారు. లేదంటే టూరిస్ట్ ప్లేస్ అవుతుంది. -రోజా



[illegible]



# సంక్షేమాభివృద్ధి.. సమపాళ్లు

2014లో చంద్రబాబు అది చేస్తాం ఇది చేస్తామంటూ హామీలిచ్చారు. సాధ్యంకాని హామీలను కూడా మేనిఫెస్టోలో పెట్టి -అన్ని వర్గాలను చంద్రబాబు మోసం చేశారంటూ జగన్ విమర్శలు గుప్పించడం విడ్డూరాలకేవిడ్డూరం. పైగా -ఒక హామీ ఒక నాయకుడుకు ఇచ్చారంటే దానికి విశ్వసనీయత ఉండాలంటూ జగన్ చెప్తోన్న బడాయి మాటల్ని -రాష్ట్ర ప్రజలు పిల్ల కోతిలా చూస్తున్నారు. 2014లో ఏర్పాటైన తెలుగుదేశం ప్రభుత్వం సవాళ్లలో ఆర్థిక ఇబ్బందులున్నా, విభజన నష్టం ఉన్నా, సామాజిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. లక్షల కోట్లతో విభజిత ప్రగతికి 140కి పైగా సంక్షేమ పథకాలు అమలు చేసింది. ఎన్టీఆర్ భరోసా కింద 54 లక్షల మంది లబ్దిదారులకు రూ 26,700 కోట్లు, దాదాపు పదిరెట్లు పెంచి పింఛన్లను 2000ల వరకు అమలు చేసింది. పథకాలు అందుకున్న రాష్ట్ర ప్రజలకు ఈ విషయాలేవీ తెలియంది కాదు.





[illegible]

-చిరుకొండ ప్రసాద్

